



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 14 సెప్టెంబర్ 2025

పేజీలు 10


### అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా

# ఆనంద్ బాధ్యతల స్వీకరణ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ గారు శనివారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### జిల్లా అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి..

### – జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది

మిగతా 2లో



### ప్రభుత్వ సేవలను పారదర్శకంగా

# ముందుకు తీసుకెళ్తాం..

### – నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా ప్రజల సహకారంతో ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ గా శ్యాం ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను పలువురు అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియాతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తాను పార్వతీపురం మన్యం జిల్లా నుండి కలెక్టర్ గా బదిలీ అయి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తన కుమార్తె విద్యాభ్యాసం కూడా ఇదే ప్రాంతంలో జరిగిందన్నారు. శ్రీ సత్యసాయిజిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. కర్ణాటక రాష్ట్రానికి

మిగతా 2లో

### డీజిల్ సరఫరాలో

# భారీ కుంభకోణం..!

- అధికారి కాంట్రాక్టర్ కుమ్మక్కై విచ్చలవిడిగా తాగేస్తున్నారు
- పెట్రోల్ బంక్ యజమాన్యంతో లోపాయికారి ఒప్పందం
- ఇప్పుడి ముబ్బడిగా పుట్టు కొస్తున్న ఇండెంట్లు
- బిల్లులు రాగానే ఎవరి వాటాలు వారివే!!
- ఆ కాంట్రాక్టర్ నెల ఆదాయం రూ.6నుంచి 9లక్షల పై మాటే
- ధర్మవరం మున్సిపాలిటీలో అవినీతి అక్రమాల బాగోతమిది

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ధర్మవరం మున్సిపాలిటీ కల్పతరువుగా మారుతోంది. అధికారులు కాంట్రాక్టర్లు నాయకులు మున్సిపాలిటీని తమ సొంత జాగీర్ అనుకుంటున్నారో.. ఏమో... అనుకున్నట్లుగానే నిలువు దోపిడీ చేస్తూ అవినీతిలో తమకు ఎవరు సాటి రారని నిరూపిస్తున్నారు. ఇక్కడ

మిగతా 4లో




### వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం ఉదయాన్నే లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారిని ఆలయము చుట్టు ఊరేగించారు. తదనంతరం నరసింహస్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవ మూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువు దీర్చారు. సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, వెంకటేశులు, నరసింహులు భక్తులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు వీడ్కోలు పలికిన పరిటాల శ్రీరామ్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన టిఎస్ చేతన్ సహకారాన్ని మరువలేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ అన్నారు. కలెక్టర్ బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఏడాది కాలం పైగా ఆయన జిల్లాకు విశేష సేవలందించారన్నారు. ధర్మవరం నియోజకవర్గం విషయంలో ఏ సమస్య ఉందని చెప్పినా ఆయన వెంటనే స్పందించే వారన్నారు. చాలా సార్లు పలు సమస్యలు మీద కలిసినప్పుడు ఆయన పలుకరించే తీరు,ప్రజా సమస్యలపై స్పందించే తీరు ఎంతో బాధ్యతగా ఉంటుందన్నారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే కలెక్టర్ గా చేతన్ నిలుస్తారన్నారు. ఆయన అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం శ్రీరామ్ కలెక్టర్ కు వీడ్కోలు పలికారు.

## మల్లికేతి కేసులో మరొకరికి రిమాండ్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మల్లికేతి గ్రామంలో బసవరాజు అనే వ్యక్తి ని తీవ్రంగా దాడి చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన ముగ్గురిని గత నెలలోనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం విధితమే..ఈ నేపథ్యంలో అదే కేసుకు సంబంధించి విషయంలో శనివారం భూలక్ష్మి అనే మహిళను అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరచగా 15 రోజులు రిమాండ్ విధించినట్లు, తెలిపారు.. అనంతరం నిందితురాలిని అనంతపురం సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

## మూడు ఇసుక టిప్పర్ల సీజ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎటువంటి అనుమతులు లేకుండా శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లను సీజ్ చేసినట్లు ముదిగుబ్బ శివ రాముడు తెలిపారు. మండల పరిధి లోని ఉప్పలపాడు సమీపాన గల చిత్రావతి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా మూడు టిప్పర్లను సీజ్ చేసి జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించిన ఘటన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## పిచ్చి మొక్కలతో నిండిన బస్టాండు
### - పాలకులు..అధికారులు పట్టించుకోరు.. !



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవరేంటిపల్లి సమీ పంలో గల జాతీయ రహదారి పై శ్రీ పాలపాటి దిన్నే పేరుతో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. బస్ స్టాప్ లో అపరిశుభ్రత, చెత్త పేరుకొని పోవడంతో అటువైపు వెళ్లాలం టేనే ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. వాటితో పాటు బస్టాండ్ కనిపించ కుండా పిచ్చి మొక్క లతో ఏపుగా పెరిగి పోయాయి. ప్రయా ణికులు, వివిధ గ్రామాల ప్రజలు బస్సు కోసం వేచి ఉండా మంటే బస్టాండ్ నిలిచిపోవడానికి సైతం వీలు లేకుండా పిచ్చి మొక్కతో నిండిపోయింది. పాలకులు, జాతీయ రహదారి అధికారులు నిరంతరం ఇలా తిరు గుతూనే ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని, ఎలా ఉంటే తమకేంటి అని నిర్లక్ష్యభావంతో వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు విమర్శలు గుప్పిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి బస్టాండ్ ప్రయాణి కులకు ఉపయోగ పడేలా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు ఇండస్ట్రియల్ సందర్శన




గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఏ.పి. మోడల్ స్కూల్ లో పదవ తరగతి , ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పాఠశాల నందు ఇంటర్ విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా వృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుండి ఈ కొత్త వృత్తి విద్యలను 9వ, 10వ, , ఇంటర్ తరగతులకు పాఠ్యాంశముగా చేర్చారు. దీనిలో భాగంగా 2025లో26 ఇంటర్ విద్యార్థులకు సమగ్ర ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పరిశీలన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సతీష్ , వొకేషనల్ ట్రైనర్ మాస్టర్ నిరంజన్ రెడ్డి %ం% నరసింహ మూర్తి మరియు నాగరత్న ఆధ్వర్యంలో విద్యార్థులు గార్లదిన్నె మండలంలోని రామక్రిష్ణ ఆన్ లైన్ సర్వీస్ ని సందర్శించారు. ఏ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లైనటువంటి యస్ . సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ విద్యలు కంప్యూటర్స్ విద్యను, టెక్ టైల్స్ విద్యను ప్రభుత్వం వారు అందిస్తున్నారని పిల్లలకు ఎంతో ఉపయోగ దాయకంగా ఉంటుందని తెలియజేశారు.

### అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా
# ఆనంద్ బాధ్యతల స్వీకరణ..

మొదటి పేజీ తరువాయి

ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి అధికారులు అందించాలన్నారు.



## ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తాం..

మొదటి పేజీ తరువాయి

సమీపంలో ఉండి వెనుకబడిన శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, జల సంరక్షణ, ఆరోగ్యము, విద్య తదితర ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడమే తన ముఖ్య లక్ష్యంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని, సేవాభావంతో, పారదర్శకంగా పని చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.

పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకుని, పరిపాలనను సమర్థంగా నడిపేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ రామసుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నీటిబొట్టు రైతన్నలకు ఉపయోగపడేలా చేయడమే లక్ష్యం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వెస్ట్ నరసాపురం పంచాయతీ పరిధిలో నాగులగుడ్డం కొండ ప్రాంతాలలో వర్షపు నీరు వృధా కాకుండా వాటర్ షెడ్ పథకం ద్వారా చెక్ డ్యాముల నిర్మించి నీటిని నిల్వ ఉంచడంతో చెక్ డాం చుట్టుపక్క రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతన్నలు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి వెస్ట్ నరసాపురం పంచాయతీలో రైతుల సమస్యలపై పలు విషయాలు సూచనలు అడిగారు.ఎన్నికల ప్రచారంలో రైతులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాటర్ షెడ్ పథకం ద్వారా చెక్ డ్యాములు, నీటి కుంటలను ఏర్పాటు చేయాలని కోరారు. గత రెండు, మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి కుంటలు, చెక్ డ్యాములు నిండుకుండలా కనబడుతున్నాయి.దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ లకు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాజెక్టులపైన నీటిని ఆదా చేయడంలో నీటిని వృధా చేయనీయకుండా రైతులకు ఉపయోగపడే విధంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానకు వెస్ట్ నరసాపురం గ్రామ పంచాయతీలో వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా చెక్ డాములు నిర్మించడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నారాయణ జూనియర్ కళాశాలను బంద్ చేయించిన ఏఐఎస్ఎ

హిందూపురం మేజర్ న్యూస్:హిందూపురం పట్టణంలో ఉన్నటువంటి నారాయణ, జూనియర్ కళాశాల రెండవ శనివారము ప్రభుత్వ సెలవు అయినప్పటికి తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) నాయకులు అక్కడకి వెళ్ళి విద్యార్థులకు ఇంటికి పంపించి,కళాశాలను బంద్ చేయించారు, ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచేసి, విద్యార్థులకు ఆటలను దూరం చేసి సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహించి వారిని మానసికంగా క్షోభకు గురి చేస్తున్నారు. అధిక మార్కుల కోసం ర్యాంకుల కోసం ప్రైవేట్,కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహించి, వారిని వేధించడం జరుగు తోంది. కావున ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ సెలవు దినాల్లో తరగతులు నిర్వహించ కూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నాయకులు మంజునాథ్, గణేష్ పాల్గొన్నారు.



## బంగారు కృష్ణమూర్తిని సన్మానించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర బోయ వాల్మీకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు కృష్ణమూర్తి కి రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. శని వారం కదిరి పట్టణం లోని బంగారు కృష్ణమూర్తిని ఆయన నివాసంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆయన ను మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఆపై పూల మాలలు వేసి, దృశ్యాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. వచ్చే రోజుల్లో బంగారు కృష్ణమూర్తి మరిన్ని పదవులు అలంకరించాలని ఉద్యోగులు కొనియాడారు. సన్మానించిన వారిలో అంజి, రమణమ్మ, ఓబుల నాయుడు, సుధాకర్, సురేంద్ర, చక్రధర్ తదితరులు ఉన్నారు.



### తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను

# పరామర్శించిన ఆత్మకూరు మండల నాయకులు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలంలోనే గాక జిల్లా యావత్తు రాజకీయ రంగంలోనే మృదుస్వభావి తిరుగులేని వ్యక్తిగా వున్న తోపుదుర్తి భాస్కర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం మరణించడం జిల్లా యావత్తు ప్రజానీకానికి దిగ్భ్రాంతి కలిగించింది. 1982– 83 మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి, నూతనంగా ఏర్పడిన మండలాల ప్రథమంలో ఆత్మకూరు మండలం లో జరిగిన మండల ప్రదేశిక ఎన్నికల్లో తోపుదుర్తి ఎంపీటీసీగా గెలుపొంది, తొలిసారి మండల పరిషత్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించి, తొలిసారి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం తన సతీమణి తోపుదుర్తి కవితమ్మను ఆత్మకూరు మండల జిల్లా ప్రాదేశిక సభ్యురాలుగా నామినేషన్ వేయించి, జిల్లా పరిషత్ చైర్మన్ గా బాధితులు చేపట్టి విధులు నిర్వహించారు. అంతేగాకుండా అత్యంత సన్నిహితుడు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి, భాస్కర్ రెడ్డి అత్యంత సన్నిహితుడు అని చెప్పవచ్చును.

**నేడు అంతక్రియలు :** గ్రామస్థాయి నుంచి, మండల జిల్లా స్థాయి వరకు రాజకీయ రంగంలో పేరు గడించిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతదేహంకు నేడు అంత్యక్రియ నిర్వహించనున్నట్లు అధికార పార్టీ నాయకులు పేర్కొన్నారు.





ప్రస్తుతం నగరంలోని నివాసమున్న స్వగృహాము నుండి అనంతపురం మీదుగా, రుద్రంపేట, ఆలమూరు, బ్రాహ్మణ యాలేరు మీదుగా తీసుకెళ్ళి, భాస్కర్ రెడ్డి స్వగ్రామమైన గ్రామంలోని అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులుగా విశ్వసనీయ సమాచారం.

### నిస్వార్ధ సమాజ

# సేవకుడు జయన్న

**అనారోగ్య బాధితుడిని పరామర్శించి ముప్పైవేల రూపాయలు ఆర్ధిక సహాయం**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉన్నదంతా చికిత్స కోసం ఖర్చు చేసుకున్నారు. తన సొంత గ్రామానికి చెందిన యువకుడు మరియు బందువు ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్న గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న తన వంతు సహాయంగా ఇరువై వేల రూపాయలు మరియు మిత్రుడు మంజునాథ్ (కానిస్టేబుల్) ఐదువేల రూపాయలు, ఇతర దాతల సహకారంతో కొంత అమౌంట్ ను పోగు చేసి ముప్పై వేల రూపాయలు బాధిత కుటుంబానికి శనివారం అందిస్తూ అదేవిధంగా ఇంకా కొన్ని రోజుల తర్వాత ఇంకా ఇరవై వేల రూపాయలను ఆర్థిక సహాయం చేస్తానని తెలుపుతూ తన ఉదార స్వభావం ను చాటుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు ఒక ప్రకటనలో



తెలిపారు. సమాజంలో సాటి వ్యక్తి ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అయితే అలాంటి వ్యక్తులకు సహాయం చేసినప్పుడే మానవ జీవితానికి సార్థకత ఉంటుందని తెలిపారు. సేవ చేయాలనే సంకల్పాన్ని ఒక వరంగా భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉంటానని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగప్ప (మాజీ సర్పంచ్), రుద్రముని, వన్నూరస్వామి, ఓబయ్య, సురేష్ (ఫీల్డ్ అసిస్టెంట్), జయచంద్ర (ఆర్ ఎం పి), ఓబయ్య, సురేష్ (ఫోటోగ్రాఫర్), సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి తెదేపాలో చేరికలు

**- పసుపు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయం లో శనివారం గుడిబండ మండలం రాయపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చాకలి నాగారాజు, భారతి వైసీపీ పార్టీ ని వీడి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా లో చేరారు. అనంతరం పార్టీ లోకి.చేరిన నాయకులకు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాయపురం గ్రామా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా రంగం సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానంతో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు, సిద్దు, జిల్లా నాయకులు తరుణ్ డిమాండ్ చేశారు. శనివారం ఉరవకొండలో విద్యార్థి సమాఖ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ 6400 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. వసతి గృహం విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ.3000లకు పెంచాలని, నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చరిత్ర మీద దాడి చేస్తూ వక్రీకరిస్తుందని విమర్శించారు. భారత స్వతంత్ర పోరాటంలో 23 ఏళ్లకే ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్




ఆశయాలకు ఏఐఎఫ్ డిఎస్ నాయకులు, కార్యకర్తలు వారసులమని గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆశయస్ఫూర్తిగా అంతరాలు లేని సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థి సమాఖ్య ఉరవకొండ మండల నూతన కమ్యూనిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుల్లాయి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షులుగా సాయి, భాస్కర్, మండల సహాయ కార్యదర్శులుగా మహేష్, వినయ్, నాయకులు వంశీ, కిరణ్, కార్తీక్, కుమార్, రాకేష్ 11మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## భాస్కర్ రెడ్డి అకాల మృతి బాధాకరం

**-వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తోటి నాయకులను అభిమానులను ప్రజలను అందరినీ ఆప్యాయంగా పలకరించే తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అకాల మృతి చెందడం అత్యంత బాధాకరమని వైయస్సార్ పార్టీ కనేకల్ మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. భాస్కర్ రెడ్డి ఆకస్మిక మరణం చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన క్రమశిక్షణ కలిగిన నాయకులు అని ఆయన వైయస్సార్ పార్టీకి ఎనలేని సేవలను అందించారని అవి మర్చిపోలేనవి అని కొనియాడారు. భాస్కర్ రెడ్డి పవిత్రాత్మకు శాంతిని కలగజేయాలని వారి కుటుంబ సభ్యులను దేవుడు ధైర్యం చేకూర్చాలని వైయస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరారు.

## అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య



**కంబదూరు, మెజర్ న్యూస్ :** మండల పరిధిలోని నూతిమడుగు గ్రామానికి చెందిన జంగం మహేష్ అనే యువరైతు అప్పులు బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఎస్ఐ లోకేష్ వివరాలు ఇలా ఉన్నాయి. నూతిమడుగు గ్రామానికి చెందిన జంగం మహేష్ అని యువరైతే దాదాపుగా రూ.20లక్షలు అప్పులు ఉన్నట్లు గ్రామస్తులు ఎస్ఐ లోకేష్ కు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఇతనికి ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

### జానంపల్లి రోడ్డు ప్రమాదంలో

## టీడీపీ నేత మృతి





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జానంపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోయ హంపిలి విరుపాక్షి (50) మృతి చెందారు. శనివారం సాయంత్రం అల్లాపురం నుండి ద్విచక్ర వాహనంలో సొంత గ్రామం జానంపల్లికి వస్తుండగా రోడ్డు పక్కన ఉన్న గుంతలో ద్విచక్రవాహనం పాటు కిందపడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న టిడిపి మాజీ మండల కన్వీనర్ సీనియర్ నాయకులు కట్టనపర్తి రామాంజనేయులు హుటాహుటిన అక్కడికి చేరుకొని అతని 108 సహాయంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స పొందుతూ ఆయన మరణించాడు. కర్తనపర్తి రామాంజనేయులు ప్రధాన అనుచరుడు విరుపాక్షి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ఆయన మరణం పట్ల ఆపిలేపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల టిడిపి కన్వీనర్ ధనంజయ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

### ఆర్డిటికు ఎఫ్ సి ఆర్ ఏ

## రెన్యువల్ కోసం కృషి చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కోసం కృషి చేయాలని రాచానుపల్లి గ్రామ సర్పంచ్ అంజి యాదవ్ కు ఎస్సీ కాలనీవాసులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆర్డిటి అందించిన సేవల వల్లే మేము సొంత ఇల్లు నిర్మించుకున్నామని, మా పిల్లలకు చదువు కోసం స్కూల్ నిర్మించిందని, అనారోగ్యాలు వస్తే ఆడిటి ఆసుపత్రిలో వైద్యం పొందామని... ఇలా అనేక సేవలు పొందామని... మా బతుకుల్లో వెలుగులు నింపిన ఆర్డిటి... సేవలు యధావిధిగా కొనసాగేలా ... కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకెళ్లాలా.. చొరవ చూపాలని సర్పంచ్ అంజి యాదవ్ లో కోరారు.



ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుబ్రహ్మణ్యం, భీమన్న, నల్ల స్వామి, నరేష్, రమేష్, శ్రీకాంత్, మంజునాథ్, కళ్యాణమ్మ, విజయలక్ష్మి, సుప్రజ పాల్గొన్నారు.

## 15న జేఎన్టీయూలో ఇంజనీర్స్ డే

### పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ డే నిర్వహణ

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం అనంతపురం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చెన్నారెడ్డి, ఇంజనీర్స్ డే (సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి) సందర్భంగా సోమవారం ఉదయం 9.00 గంటలకు పాఠశాల పిల్లల కోసం ఓపెన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య గౌరవ అతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ ఓపెన్ డే లక్ష్యం పాఠశాల విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను అన్వేషించడానికి, ప్రత్యక్ష ప్రదర్శనలను చూడటానికి, ఇంజనీరింగ్‌లోని వివిధ శాఖలలో సుసంపన్నమైన అనుభవాలను పొందడానికి అవకాశాన్ని కల్పించడమేనని ప్రొఫెసర్ చెన్నారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం యువ మనస్సులను ప్రేరేపించడం, భవిష్యత్ ఆవిష్కర్తలు, దేశ నిర్మాతలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆయన నొక్కి చెప్పారు.
ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనేలా తమ విద్యార్థులను ప్రోత్సహించి, దానిని విజయవంతం చేయాలని అన్ని పాఠశాల ప్రిన్సిపాల్‌లను ఆయన అభ్యర్థించారు.

## యూరియాను సద్వినియోగం చేసుకోండి

### -సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న యూరియాను రైతన్నలు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి సచివాలయం వద్ద యూరియా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజర య్యారు. సర్పంచ్, అధికారులు చేతులు మీదుగా రైతన్నలకు యూరియా ప్యాకెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం రైతుల పక్షపాతి ప్రభు త్వం అని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని, గడిచిన సంవత్సర కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత మన ప్రభుత్వాన్నిదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది హరిత, వీఆర్వో శ్రీనివాసులు, గ్రామస్తులు, రైతన్నలు పాల్గొన్నారు.

## పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆవులు , గేదెలకు గాలికుంటు వ్యాధి సంక్రమించకుండా టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 సోమవారం నుండి వచ్చే నెల 15 తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి టీకాలను పశువులకు వేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పశువుల కాపరులు అందరూ తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కొని గాలికుంటు వ్యాధి నుండి సంరక్షించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని పశువులకు సైతం గాలికుంటు వ్యాధి వేగంగా వ్యాప్తించే అవకాశం ఉందని పశువుల కలిగిన రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించు కోవాలని పశు వైద్యాధికారి కోరారు.

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డికి ఘన నివాళి



శింగనమల,మేజర్ న్యూస్ : వైసీపీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తోపుదుర్తి కవిత భర్త తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం తోపుదుర్తి కవిత వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి,శివపురం తిరుపతయ్య, రమణ రెడ్డి, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ చేతిలో మోసపోయిన బాలిక

### తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఫోక్సో కేసు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని కాలనీలో నివాసం ఉంటున్న మైనర్ బాలికపై అదే ఊరికి చెందిన ఆటో డ్రైవర్ మాయమాటలు చెప్పి మోసం చేశాడు వివాహం చేసుకుంటానని చెప్పి బాలిక ను, మభ్యపెట్టి తీవ్ర ఒత్తిడిని గురిచేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నాడు. తల్లిదండ్రులు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సిఐ పూర్తిస్థాయిలో విచారణ చేసి ఆటో డ్రైవర్ను రిమాండ్కు పంపించారు. బాలికను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చాడు.




## గ్యాస్ సిలిండర్ల సరఫరా లేక

# కట్టెల పొయ్యి మీదే వంట తయారీ

### - సమస్యను వెంటనే పరిష్కరించాలి

### -డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుల్లాయప్ప

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బి. పప్పూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గ్యాస్ సిలిండర్లు సరఫరా లేక... కట్టెల పొయ్యి మీద.. వంట తయారీతో.. విద్యార్థులకు.. సరిగ్గా ఉడికి ఉడకని.. భోజనం అందుతుందని డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుల్లాయప్ప పేర్కొన్నారు. శనివారం ఆయన బి. పప్పూరు బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోజనశాలను పరిశీలించి,విద్యార్థులకు అందిస్తున్న భోజన ,వంటలు తయారీ, త్రాగునీరు వసతులను పరిశీలించారు.అయితే పాఠశాలలో గ్యాస్ సిలిండర్లు లేక ఆరుబయటే సిబ్బంది కట్టెల పొయ్యి మీద వంట చేస్తుండడంతో.. ఎందుకు చేస్తున్నారని అడిగారు. వంట సిబ్బంది, వార్డెన్ వంట చేయడానికి గ్యాస్ సిలిండర్లు గ్యాస్ ఏజెన్సీ వారు తక్కువగా పంపిస్తున్నారనీ, అందుకే అప్పుడప్పుడు కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్నామని కులాయప్పకు తెలిపారు. సమస్యను నమోదు చేసుకుని అధికారులతో మాట్లాడి గ్యాస్ సిలిండర్ సమస్య పరిష్కరిస్తామని



తెలిపారు. తర్వాత డిసిఓకు చరవాణి ద్వారా సమస్యను తెలియజేయగా, ఆమె స్పందిస్తూ స్పందిస్తూ త్వరలోనే గ్యాస్ సిలిండర్లను సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కుల్లాయప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నర్సింపల్లి లింగమయ్య,రమేష్ , విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ,పాల్గొన్నారు.

## డీజిల్ సరఫరాలో

# భారీ కుంభకోణం..!

**మొదటి పేజీ తరువాయి**

జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రతిపక్షంలో ఉన్న పాలకవర్గం ప్రశ్నించకపోగా కళ్ళు మూసుకుపోవడంతో వీరి అవినీతి మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. ఇదే అదునుగా భావించిన ఇంజనీరింగ్ సెక్షన్ లోని ఇద్దరు యువ ఇంజనీర్లతో పాటు డీజిల్ సప్లై చేసే ఓ అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడు ఏకమై నింపాదిగా దోచుడు పర్వానికి తెరలేపారు.
దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలని బాగా నేర్చినట్లుంది ఆ అధికారులు వారి మాటున డీజిల్ సరఫరాలో కాంట్రాక్ట్ అవతారం ఎత్తిన ఆ చోట నాయకుడు. వీరిని ఎవరూ ప్రశ్నించేవారు లేకపోవడంతో వారి అక్రమార్చనకు హద్దు అదుపు లేకుండా పోతోంది. మునిసిపాలిటీ తరఫున తిరిగే చెత్త బండ్లు, అధికారులు వాడే వాహనాలు, తాగునీటి పంప్ హౌస్ లు తదితరుల వద్ద ఉపయోగించే డీజిల్ ని ఒకసారి బేరీజు వేసుకుంటే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. కరెంటు సరఫరా నిరంతరాయంగా ఉన్న లేనట్లు చూపుతూ దొంగ లెక్కలతో భారీగా దోచుడు పర్వానికి తెర లేపుతున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అటు వాహనాలకు ఇటు పంప్ హౌస్ వద్దకు పంపిణీ చేసే డీజిల్ ద్వారా ప్రతిరోజు సరాసరి 200 నుంచి 300 లీటర్ల డీజిల్ అక్రమంగా దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు మున్సిపాలిటీ వర్గాలే పేర్కొంటుండడాన్ని బట్టి చూస్తే అక్కడ జరుగుతున్న అవినీతి ఏపాటిదో అట్టే అర్థమయిపోతుంది. ఈ లెక్కన ప్రతిరోజు సరాసరి రూ. 20 వేల నుంచి రూ.30 వేల వరకు నింపాదగా దోచేస్తుండగా ప్రతినెల రూ.6 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ప్రజల సొమ్మును డీజిల్ రూపంలో నొక్కేస్తున్నారు.

### అవినీతి ఎలా జరుగుతుందంటే..

ధర్మవరం మున్సిపాలిటీలో పనిచేస్తున్న వివిధ వాహనాలకు విద్యుత్తు అంతరాయం ఏర్పడితే తాగునీటి పంపింగ్ కేంద్రాల వద్ద జనరేటర్ ద్వారా నీటిని పంపిణీ చేయడం కోసం డీజిల్ వాడుతుంటారు. ఈ డీజిల్ సరఫరా చేయడం కోసం మున్సిపాలిటీ ఒక కాంట్రాక్టర్ను నియమించుకుంటుంది. ఈ కాంట్రాక్టర్ 100 శాతం అధికార పార్టీకి చెందిన వారే ఉంటారు. అయితే కొందరు అధికారులతో పాటు సరఫరా చేసే కాంట్రాక్టర్ కుమ్మక్కై సరఫరాలో దొంగ లెక్కలు చూపుతూ భారీ ఎత్తున జేబులు నింపుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. చెత్త బండ్లకు రోజు మారు రోజు 30 లీటర్లు , ఉన్నతాధికారి వాహనానికి ప్రతిరోజు 30 లీటర్లు, తాగునీటి పంపింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉన్నప్పటికీ లేని సాకులు చూపుతూ గంటకు 80నుంచి 100 లీటర్లు చొప్పున వాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అక్కడ పరిస్థితిని బట్టి అధిక గంటలు చూపుతూ అధికంగా డీజిల్ ఇండెంట్లు సృష్టిస్తూ భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం చెత్త బండ్లకు 6 నుంచి 10 లీటర్లు, ఉన్నతాధికారి వాహనంతో పాటు ఇతర అధికారుల వాహనాలకు సరాసరి 10 లీటర్లు చొప్పున కంటే ఎక్కువ వాడే పరిస్థితి లేదన్నది మున్సిపాలిటీ వర్గాల ద్వారానే తెలుస్తోంది. ఒక్కో తాగునీటి పంపింగ్ కేంద్రానికి గంటకు 30 లీటర్లకు మించి వాడే అవకాశం లేదని తెలుస్తోంది. ఇలా పార్నపల్లి, తంబాపురం, తిక్కస్వామిగుడి వద్ద పంపిణీ కేంద్రాలు ఉన్నాయి.ఈ అవినీతిలో ఇంజనీరింగ్ సెక్షన్లకు చెందిన ఇద్దరు యువ ఇంజనీర్లతో పాటు సరఫరా చేసే కాంట్రాక్టర్ కుమ్మక్కై భారీ ఎత్తున అక్రమార్చనకు పాల్పడుతున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ లెక్కన ప్రతి రోజు 200 నుంచి 300 లీ. డీజిల్ పక్కదారి పట్టిస్తూ తద్వారా వచ్చే ఆదాయాన్ని నింపాదిగా పంచుకుంటున్నారన్న విషయం తేటతెల్లమవుతోంది.

### ఔట్సోర్సింగ్ ఉద్యోగి కీలకపాత్ర..

ఇంజనీరింగ్ సెక్షన్ లో పనిచేస్తూ ప్రధాన పంపిణీ కేంద్రం వద్ద పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి వీరి అవినీతికి కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటున్న ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వీరికి నమ్మకస్తుడిగా ఉండడంతో అతని ద్వారానే అవినీతి అక్రమాలకు తెర లేపుతున్నట్లు సమాచారం. అందుకు ప్రతిగా అవుట్సోర్సింగ్ ఉద్యోగి కి కాంట్రాక్ట్ ఉద్యోగ మారుస్తామని ఆ వ్యక్తికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కాంట్రాక్టు ఉద్యోగ పదోన్నతి కల్పించినందుకు రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షల దాకా ఇచ్చుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీటితోపాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగి పదోన్నతి పై లభించే కాంట్రాక్ట్ ఉద్యోగానికి డబ్బులతో పాటు వారి అవినీతి కార్యకలాపాలకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. అవుట్సోర్సింగ్ నుంచి కాంట్రాక్టు ఉద్యోగిగా ఉంటే అటు జీతంతో పాటు పని బారం కూడా తగ్గుతుందన్న ఆశతో వారి అవినీతి అడుగులకు మడుగులొత్తు తున్నట్లు సమాచారం.

### పెట్రోల్ బంక్ యజమాన్యంతో లాలూచి..

మున్సిపాలిటీలో అధికారులు డీజల్ కాంట్రాక్టర్లు ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడాలన్న పెట్రోల్ బంక్ యాజమాన్యాలతో లాలూచిపడక తప్పదు. ఇందుకోసం ప్రత్యేక ఇండెంట్లు పెట్రోల్ బంక్ యాజమాన్యాల ద్వారా సృష్టించి భారీ ఎత్తున బిల్లులు పెట్టుకుంటున్నట్లు స్పష్టమవుతుంది. వారికి వచ్చే అవినీతి సొమ్ములో కొంత శాతం పెట్రోల్ బంక్ యాజమాన్యానికి సమర్పించుకుంటున్నారన్న విషయం కూడా అక్కడి పరిస్థితిని బట్టి స్పష్టమవుతోంది.

## ఎస్వి కళాశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రార్ధన గీతంతో ప్రారంభమైంది. హిందీ సాహిత్యంలో ప్రముఖ కవుల చిత్రపటాలకు కళాశాల చైర్మన్ డాక్టర్ సి సోమశేఖర్ రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ యన్. ఎ. వి. ప్రసాద్ హాజరయ్యారు. హిందీ దేశపు రాజభాష అని ఈ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమని చక్రధర్ రెడ్డి పేర్కొన్నారు. హిందీ భాషలో దేశ సంస్కృతి ప్రతిబింస్తోందని ప్రిన్సిపాల్ యన్. ఎ. వి. ప్రసాద్ తెలియజేశారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాజ భాష అయిన హిందీని దేశభాషగా ప్రజలందరూ స్వీకరించాలని పిలుపునిచ్చారు.. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి పురస్కారం అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ. ఒ, శ్రీనాథ్ , తెలుగు విభాగ అధ్యక్షులు ఇ. మురళీధర్ , సంస్కృతం విభాగ అధ్యక్షులు ఎ.ఆదెప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధన,సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డియంహెచ్ఓ



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ .ఆనంద్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి జిల్లా నూతన కలెక్టర్ ఓ ఆనంద్ ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు .

## ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ప్రకటించడంపై హర్షం

### టిఎన్టియుసి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా దసరా పండుగ రోజు రూ. 15వేలు జమ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం వేదికగా సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో ప్రకటించడంపై ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నగరంలోనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టి.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, దగ్గుపాటి ప్రసాద్ ఫోటోలతో చేస్తూ తమ ఆనందాన్ని వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ నగరంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ , కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించి ఆదుకోవాలని కోరారన్నారు. అందుకు లోకేష్ స్పందిస్తూ ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని, ఆ హామీని నేడు కూటమి ప్రభుత్వం నెరవేర్చడం జరిగిందని తెలిపారు. కార్మికుల కష్టాలను కన్నీళ్లను తుడిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కొనియాడారు. గత పాలనలో జగన్మోహన్ రెడ్డి పదివేల రూపాయలు కుడిచేత్తో ఇస్తూ, లిక్కర్,డీజిల్,పెట్రోల్ వాటితో ఎడమచేత్తో లాగేసుకోవడం జరిగిందని తెలిపారు. వైసిపి పాలనకు చమరగీతం పాడి, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం ఆటో కార్మికుల అదృష్టంగా భావిస్తున్నామని, థాంక్యూ సీఎం సార్,లోకేష్ సార్, పవన్ కళ్యాణ్ సార్ అంటూ తమ ఆనందాలను ఆటో డ్రైవర్లు హర్షం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.ఎల్.ఎన్.మూర్తి, ఆటో డ్రైవర్లు శబ్రు, రాజు, ఖాసీం, సోము, శ్రీరాములు, చాంద్, గోపి, మురళి పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ రాజీ కేసులకు చక్కటి పరిష్కారం..

### – జూనియర్ సివిల్ జడ్జి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పేర్కొన్నారు.శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐపిసి (సిసి లు )అడ్మిన్ తో కలిపి 14 కేసులు, మద్యం సిసి కేసులు 43, ఈపి ( సివిల్) చెక్ బౌన్స్ మెయింటైన్స్ కేసులు ఒక్కొక్కటి చొప్పున మూడు కేసులు కేసులు, బాంక్ పిఎల్సి కేసులు 4 కేసులతో కలుపుకొని లోక్ అదాలత్ లో 64 కేసులు పరిష్కరించబడ్డాయి. సివిల్ ఎక్సైజ్ క్రిమినల్ ( ఫైన్ అమౌంట్) చెక్ బౌన్స్ బాంక్ ప్రి లిటీగషన్ కింద మొత్తం 11,82,680 విలువ గల వివిధ తగాదాలు రాజీ మార్గంలో పరిష్కారం కాబడ్డాయి. ఈ సందర్భం గా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకు చక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు.కేవలం చిన్నపాటి తగాదాలు, మనస్పర్థల మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిరితే చెల్లింపు లకు దశలవారీ చెల్లింపు గడువుతో అవార్డు జారీ చేస్తామన్నారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకో వాలని జడ్జి ముజీప్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, అతావూర్ రహమాన్, వెంకటరమణప్ప, లెక్కల యదుభూషన్, కృష్ణప్రసాద్ భారతి రెడ్డి,కుంచేపు శ్రీనివాసులు, నాగేంద్ర, మౌనిక, కిరణ్, క్రిమినల్ క్లర్క్ మంజునాథ్, సివిల్ క్లర్క్ జ్యోతిభాయి, ఏంఎల్ఏసి లక్ష్మానాయక్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు ఆర్టీసీ బస్టాండ్ అడ్డా.!

### – దుర్గంధం వెదజల్లుతున్న బస్టాండ్ ప్రాంగణం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రయాణికులకు, ప్రజ ల సౌకర్యార్థం ఆర్టీసీ బస్టాండ్ సుమారు కొన్నేళ్ల క్రితం నిర్మించడం జరిగింది. పూర్వపు నల్లమాడ నియోజకవర్గ ఉన్న సమయంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరిగి ప్రజలకు అందు బాటులో ఉండేది. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ పై పెచ్చులు ఊడిపోవడం.. ఇనుప కడ్డీలు దర్శనం ఇవ్వడం.. ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితికి చేరింది. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడం చేత నిరుపయోగంగా మారింది. దీనిని ఆసరాగా చేసుకున్నా మద్యం ప్రియులు అడ్డగా మార్చుకున్నారు. అంతే కాకుండా బస్టాండ్ ఆవరణం అంతా పక్కల పిచ్చి మొక్కల పెరిగి దుర్గంధ భరితంగా మారింది. అనేకమార్లు ఆర్టీసీ బస్టాండ్ పునార్ధరిం చాలని పత్రికలలో కథనాలు ప్రచురించిన సంబంధిత ఆర్టీసీ అధికారులు పట్టించు కోకుండా చూసి చూడనట్లు వ్యవహ రిస్తుండడం జరుగు తోంది. ముఖ్యంగా సత్య సాయి జిల్లా కేంద్రం ఉండడం చేత ప్రతినిత్యం వందలాది వాహనాలు బస్సులు ద్విచక్ర వాహనాలు అన్ని ఈ ప్రాంతం పైనే పోవాల్సి ఉంది. ఆర్టీసీ బస్సులు సైతం ప్రతి నిత్యం కదిరి -పుట్టపర్తి -కొత్తచెరువు -తిరుపతి - చెన్నై వరకు నల్లమాడ కుండానే రాకపోకలు కొనసాగిస్తున్నాయి. మండల వాసులు, ప్రయాణికులు కూడా అత్యధిక సంఖ్యలు తరలి వెళ్తున్నారు. అయినా కూడా ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లక పోవడం కారణంగా బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంటుందని మండల కేంద్ర వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. గతం లో ఆర్టీసీ బస్టాండ్ లోని దుకాణాలు, క్యాంటీన్ అన్ని ప్రజలు ప్రయాణికుల సౌక ర్యంగా ఉండేది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో ఆర్టీసీ బస్టాండ్ ఎప్పుడు కులుతుందో బిక్కు బిక్కుమంటూ పిచ్చాపాటికి మాట్లా డుకునే కొంతమంది మాటల్లోనే వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధ రించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఆర్టీసీ అధికారులు కృషి చేయాలని నల్లమాడ మండల వాసులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఇచ్చి దాత శివ కేశవరెడ్డి కృషి చేశారు. అప్పటినుంచి ఇప్పటి వరకు బస్టాండ్ కు మరమ్మతులు చేయక పోవడం బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల సైతం శిథిలావస్థకు చేరి మందుబాబులకు అడ్డాగా మారి ఆ సమీపంలో నివసి స్తున్న ప్రజలు బస్టాండ్ లో ఉన్న చెత్తచెదారం పిచ్చి మొక్కల వలన పాములు విషపురు గులు చేరి సంచరిస్తు న్నాయని వాపోతు న్నారు. ఈ బస్టాండ్ నిర్మాణం పూర్తయితే ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగ ణంలోకి బస్సులు రాకపోకలు కొనసాగిం చినట్లయితే టీ.స్టాల్, దుకాణాలతో పాటు క్యాంటీన్ నిర్వహణ ప్రజలకు కాసేపు సేద తీరడానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మండల వాసుల ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడం చేత ఊరు మధ్యలో ఉన్న ఆటోలు పండ్ల వ్యాపారస్తులు అంగళ్ల ముందు నిలుచుకున్న సంద ర్భంలో ప్రయాణికు లకు కొన్నిసార్లు వారి పట్ల చీత్కరింపులకు గురవుతూ ప్రయా ణాన్ని కొనసాగిస్తు న్నారు. ముఖ్యంగా దసరా ఉత్సవాల్లో భాగంగా సత్య సాయి జిల్లాలో నిర్వహించే సత్య సాయి జయంతి ఉత్సవాలకు భారీ స్థాయిలో ఈ ప్రాంతం నుంచి ప్రజలు భక్తులు తరలి వెళ్లే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగానే ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని సత్యసాయి భక్తులు కోరుతున్నారు. బస్టాండ్లో బస్సుల కోసం వేచి ఉన్న సమయంలో ప్రయా ణికులు, ఆటోలకు ద్విచక్ర వాహనాలతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి వీటిని అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా నల్ల మాడ ఆర్టీసీ బస్టాండ్ ను మరమ్మతులు కానీ లేదా పునర్నిర్మాణం చేపట్టి సత్యసాయి భక్తుల సౌకర్యాలు కల్పించాలని కోరు తున్నారు.

### బస్టాండ్ ప్రాంగణం లోకి బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసు కోండి



గణేష్ ..... ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్టాండ్‌లలోకి బస్సులు వెళ్లే విధంగా అధికారుల చర్యలు తీసుకొని ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందించాలి.

### ఆర్టీసీ బస్టాండ్ పాడు పడకుండా మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురండి.. నల్లోల్ల నరసింహులు



ఆర్టీసీ బస్టాండ్ పాడు పడిపోతుందని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు ఉపయోగపడే విధం గా చర్యలు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దీనితో మండల వాసులతోపాటు ప్రయాణికులు సైతం సౌకర్యవంతంగా ఉంటుంది.

# కాంచీపురం హ్యాండ్లూమ్ క్లస్టర్ పరిశీలనకు ధర్మవరం చేనేతలు

- 45 మంది చేనేతలతో అధ్యయనం
- వీరి కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక బస్సు ఏర్పాటు
- చేనేతల అభివృద్ధి మా లక్ష్యం
- మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంచీపురంలో అమల వుతున్న హ్యాండ్లూమ్ క్లస్టర్ పరిశీలనకు ధర్మవరం చేనేతలను ఏర్పాటు చేసినట్లు మంత్రి సతీష్ కుమార్ యాదవ్ కార్యాల ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం చేనేతలకు మరొక గొప్ప అవకాశాన్ని అందిస్తూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 45 మంది చేనేతకారులు కాంచీపురం హ్యాండ్లూమ్ క్లస్టర్ స్టడీ టూర్ కోసం శుక్రవారం రాత్రి బయలుదేరారు. ఈ స్టడీ టూర్ ద్వారా చేనేతకారులు కొత్త సాంకేతికతలు, మార్కెట్ ధోరణులు, డిజైన్ వైవిధ్యం మరియు ఉత్పత్తి పద్ధతులను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ధర్మవరం చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో చేనేతలతో పాటు హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ కూడా పాల్గొంటున్నారు. చేనేతకారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్యటన చేయడానికి బస్సు సహా అన్ని సౌకర్యాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏర్పాట్లు చేశారు. ధర్మవరం కొత్తపేట అంజనేయస్వామి గుడి వద్ద నుంచి బస్సును మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం చేనేతలకు త్వరలో ప్రారంభమయ్యే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అభివృద్ధికి ఈ స్టడీ టూర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కాంచీపురం హ్యాండ్లూమ్ క్లస్టర్లో జరుగుతున్న ఆధునిక విధానాలను పరిశీలించి, అక్కడి అనుభవాన్ని సొంతం చేసుకుని, ఇక్కడి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. తిరిగి వచ్చిన తరువాత, మంత్రి స్వయంగా చేనేతలతో సమావేశమై, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, ధర్మవరం హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తారు అని హరీష్ బాబు అన్నారు. ధర్మవరం చేనేతలకు కొత్త దిశగా మార్గనిర్దేశం చేయగల ఈ టూర్, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ చేనేత రంగ పునరుజ్జీవనానికి తోడ్పడనుంది అని హరీష్ బాబు పేర్కొన్నారు.

## రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని వన్నప్ప నగర్ లో రూ. 5లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం నెంబర్ వన్ గా దూసుకుపోతోందని, గుంతల రోడ్ల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మంత్రి ఆదేశాలతో గోరంట్ల మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం ముమ్మరంగా జరుగుతుందన్నారు. ( కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడం జరుగుతొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, పట్టణ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మండల టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, షేక్ అజ్మతుల్లా, సహకార సంఘం చైర్ పర్సన్ చందమూరి గోపాల్ రెడ్డి, పాయల రమణ, రవిమోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సహకార సంఘం డైరెక్టర్ నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, రవినాయక్, జయరామ్, కురుబ మహేంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, వన్నప్ప, బాలకృష్ణ, ఉత్తప్ప, గంగం పల్లి సుబహన్, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్, శ్రీకాంత్, మాలపల్లి మొహమ్మద్, నాగేంద్రతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్‌గా రిషి విద్యాలయ స్కూల్




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని రుషి విద్యాలయ పాఠశాల జాతీయ స్థాయిలో బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ అవార్డును దక్కించుకుందని పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ అవార్డు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని అత్యుత్తమ ప్రైవేట్ పాఠశాలలను గుర్తించడానికి దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించిన సిఫోర్ పరిశోధనా సంస్థ ఈ గుర్తింపును ప్రకటించినది తెలిపారు. ఢిల్లీలో జరిగిన సన్మాన సభలో ఈ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని అత్యుత్తమ పాఠశాలగా ఒకటిగా పేరు పొందడం, గౌరవము, బాధ్యత అని ప్రగతిశీల విద్యలో ప్రమాణాలు పాటిస్తున్నామని తెలిపారు. మా పాఠశాలలో ఉత్తమ పద్ధతులను అనుసరిస్తున్నామని హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. సీఈవో రవీంద్ర మాట్లాడుతూ బోధనను అనుభవములో నిష్ణాతులైన యాజమాన్యం వారు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, బోధన, మౌలిక సదుపాయాలు, వీటి ఆధారంగా ఈ అవార్డు వచ్చిందని వారు తెలిపారు.

## ప్రతి రైతుకు ఇబ్బంది లేకుండా యూరియాను అందిస్తాం

**రాప్తాడు మేజర్ న్యూస్** :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను అందిస్తామని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట , ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట , ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ పాల్గొని రైతులకు యూరియాను అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాని సరఫరా చేస్తోందని బయట జరుగుతున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మొద్దని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవతో అత్యధిక మోతాదులో నియోజకవర్గానికి యూరియా సరఫరా అవుతోందని అన్నారు శనివారం 280 బస్తాల యూరియాని రైతులకు పంపిణీ చేశామని వ్యవసాయ అధికారి తెలిపారు . అనంతరం పంట నమోదు కార్యక్రమాన్ని రైతులతో కలిసి పరిశీలించారు . ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ బుకింగ్ చేపించుకోవాలని రైతులకు ఏ డి ఏ సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది , రామానాయుడు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో జూని యర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. తోలుత ఈ కార్యక్రమం గురించి ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం లు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదవగలిగితే అమోఘమైన ఫలితాలను సాధించవచ్చునని, ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత పదవులను అలంకరించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ తమ జీవితాలను బండారుమయం చేసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం పోటీ తత్వం ఉన్న సమాజంలో నెగ్గుకురావాలంటే గుణాత్మకమైన విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ఆటల పోటీలు నిరసించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు ఆజాద్, అరవింద్, బాల మోహన్, కవిత, అర్షియ, గోవింద్ పాల్గొన్నారు.

## గ్రూప్ డాన్సు పోటీల్లో దాడితోట విద్యార్థుల విజయం!




**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** ఈ నెల 11 , 12 తెదిలల్లో ప్రభుత్వ డైట్ ప్రాగణంలో జరిగిన కళా ఉత్చవ్ జిల్లా స్థాయిలో గ్రూప్ డ్యాన్స్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాడితోట విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి విజేతలుగా నిలిచారు. . వారి ఈ విజయం పాఠశాలకు, ప్రాంతానికి ఎంతో గర్వకారణం. వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. దాడితోట పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన బృంద నృత్యం, సాంప్రదాయ కళా రూపాలను ప్రతిబింబించేలా, వైవిధ్యంగా ఉంది. ఈ ప్రదర్శన జడ్జీల, ప్రేక్షకులను అబ్బురపరిచింది. పోటీల అనంతరం, ఫలితాలను ప్రకటించారు. దాడితోట విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి, ప్రశంసాపత్రంతో పాటు బహుమతిని అందుకున్నారు. వీరు అక్టోబర్ నెలలో విజయవాడ జరిగే రాష్ట స్థాయి పోటిల యందు పాల్గొంటారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉమా మహేష్ బాబు , ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ విజయం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

**- సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వెంకటేశ్వర్లు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజ మార్గం అవుతుందని సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వెంకటేశ్వర్లు, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) బొజ్జప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ధర్మవరం కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్దాలతో 28 కేసులు పరిష్కారం కాపాడ్డాయని తెలిపారు. ఇందులో ప్రీలిటి కేషన్ కేసులు 8 (5 లక్షల 57000), సివిల్ కేసులు మూడు (50,000 రూపాయలు), చెక్ పవన్ కేసులు 4(17,50,000 రూపాయలు), ఎక్సైజ్ కేసులు 2 (16,500 రూపాయలు) ఐఎఫ్సి కేసులు 11 మొత్తం వెలసి 28 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కేసులన్నీ రాజీకి తగ్గ కేసులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వారితోపాటు న్యాయవాదులు డిఎల్ఎన్ మూర్తి, వెంకటరామిరెడ్డి, బిల్లే రవీంద్ర, పెద్దన్న పాల్గొన్నారు.

## సబీనా డిగ్రీ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**కరెస్పాండెంట్ వంశీకృష్ణ, ప్రిన్సిపల్ మల్లికార్జున**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న సబీనా అనే విద్యార్థి కాలేయ సమస్యతో గత కొద్దికాలంగా బాధపడుతూ ఉంది. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని సెయింట్ జాన్స్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళగా అక్కడ వైద్యులు పరిశీలించి వైద్యం నిమిత్తం 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు కళాశాల నిర్వాహకుల సహాయంతో 80 వేల రూపాయలను సమకూర్చి వారి తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో ఆర్థిక సహాయం కు ముందుకొచ్చిన విద్యార్థులకు కాలేజీ అధ్యాపకులకు కరస్పాండెంట్ వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ మల్లికార్జున అభినందించారు.

# మరమ్మతులు చేయండి మహాప్రభో..

## నీటి సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు -పట్టించుకోని అధికారులు



గాండ్లపెంట, మేజర్ న్యూస్:తాగునీటి సమస్య నెలకొంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించిన కూడా.. పంచాయతీ అధికారులు స్పందించి పోవడంతో రెండు నెలలుగా తాగునీటి కోసం ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. మరమ్మతుకు నోచుకున్న బోరు మోటార్ మరమ్మతులు చేయండి మహాప్రభో అంటూ మండలంలోని ద్వారాణాల గ్రామంలోని ప్రజలు వాపోతు న్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ దాదాపు నెల రోజుల నుంచి బోరు మోటార్ మరమ్మత్తులు చేయాలని, సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్న ఎటువంటి స్పందన లేదని, నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి విన్నవించుకున్న ఎటువంటి స్పందన లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బోరు మోటార్ కి మరమ్మతులు చేయించి, నీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల పరిధిలోని తలమర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన మారుతి రెడ్డి తన తండ్రి కేశవరెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా మారుతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, రాకేష్, కిషోర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలో జిల్లా కోర్టు ఏర్పాటు కోసం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ స్థలాన్ని పరిశీలించారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హిందూపురం సీనియర్ సివిల్ జడ్జ్ శైలజ, పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జ్ సయ్యద్ ముజీబ్ లతో కలిసి ఆయన స్థల పరిశీలన జరిపారు. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని కప్పలబండ పొలంలో జిల్లా కోర్టు ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. రెండు చోట్ల స్థలాలను పరిశీలించిన హైకోర్టు జడ్జ్ ఇందులో మెరుగైన వసతులు కలిగిన వాటిలో కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రశాంతి నిలయం లోని శాంతిభవన్ కు చేరుకున్నారు. సాయంత్రం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయిబాబా మహా సమాధిని దర్శించుకున్నారు.

# పాంచజన్య పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లో గల పాంచజన్య పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని భరతమాత చిత్రపటానికి పాఠశాల అధ్యక్షులు పి.ఎస్ శ్రీనివాసులు కరస్పాండెంట్ డి.ఎస్ నందకుమార్ పూలహారం వేసి వేడుకలను ప్రారంభించినారు. విద్యార్థులు తమ నృత్య గీతాలతో హిందీ భాషా ప్రాముఖ్యతను తెలియజేసినారు. పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రాచీన సంస్కృత భాష నుండి వచ్చినది హిందీ భాష. 1949 సెప్టెంబరు 14 వ తేదీన మన రాజ్యాంగ రూపకర్తలు జాతీయ భాషగా ఆమోదించినారు. కానీ ఇంకా గుర్తింపు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థి దశ నుండి మీరు జాతీయ భాషపై మక్కువ పెంచుకొని అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గాయత్రి, ఏ ఓ భాస్కర్ , సూపరిండెంట్ విజయేంద్ర, శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

## - ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రో. మురళీధర్ రావు



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిగమా ఫౌండేషన్ , మై భారత్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ , శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఫార్మసి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల లో యువత కు నషాముక్త యువ ఫర్ వికసిత భారత్ కా కార్య క్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణ మొబైల్ అడిక్షన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య డి. మురళీధర్ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి సోమశేఖర్ కె.హెచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. గరుగు బాలాజీ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి సత్య సౌమ్య పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచంలో యువత అంతా మాదక ద్రవ్యాలకు, సెల్ ఫోన్ కి బానిస అయ్యి బంగారం లాంటి భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరివర్తన్ అనే నినాదం తో యువత కు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే యువత మొబైల్ ఫోన్ కు అలాగే సామాజిక మాధ్యమాలకు ఎక్కువగా బానిస కాకుండా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల పై మీ కుటుంబ సభ్యులకు, మీ మిత్రులకు తెలియజేసి వాటి బారిన పడకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ పై ప్రతిజ్ఞ తీసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, అధ్యాపకులు యువతీ యువకులు పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యానిధి జూనియర్ కళాశాలపైన చర్యలు తీసుకోవాలి



పరిగి మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పరిగి మండలం కాలువపల్లి వద్ద విద్యానిధి జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సెలవు రోజులలో సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే విద్యార్థులు మానసికంగా వేదనకు గురవుతారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏమో సెలవు రోజులలో తరగతులు నిర్వహించకూడదని చెప్పినప్పటికీ దానిని పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తరగతులు నిర్వహిస్తున్న కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కిరణ, యశ్వంత్, బవేషు, హరీష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ భర్త మృతి..

## నివాళులర్పించిన దేశం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ కు చెందిన మాజీ ఎంపీటీసీ చదివే వెంకటలక్ష్మి భర్త చదివే కుళ్లాయప్ప (80) ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేశం నాయకులు వారింటికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల కుమారుడు శ్రీనివాసులు సైతం మృతి చెందడం తో ఆ కుటుంబం వేదన వర్ణనాతీతం. ఈ కార్యక్రమంలో డాక్టర్ బట్టి నాగభూషణం నాయుడు, కొండ్రెడ్డి బయా రెడ్డి, పూల రామయ్య, ఎం రవికుమార్,డి. , నాయకులు తదితరులున్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం ఊటకూరు గ్రామంలో వెలిసిన శ్రీ బాల చౌడేశ్వరి గ్రామదేవతను పూలపల్లకిలో ముస్తాబు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగించారు. హైస్కూల్ మాజీ చైర్మన్ పూల చౌడప్ప ఆధ్వర్యంలో అమ్మవారికి పూలతో అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో శుక్రవారం రాత్రి చౌడేశ్వరి దేవస్థానం నుంచి మల్లప్ప దేవస్థానం వరకు పూలపల్లకిలో భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కదిరి ఆర్డీవో



కదిరి, మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయడం జరిగింది. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బదిలీ చేసి ఆయన స్థానంలో ఏ.శ్యాం ప్రసాద్ ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా నియమించడం జరిగింది. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన నూతన జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ కు కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికిన వారిలో పలువురు అధికారులు ఉన్నారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి ఆలయ శుద్ధి స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు అభిషేకాలు, తమల ఆకు పూజ పండితుల మంత్రాల ఉచ్చరణ చేసి, ధూప దీప నైవేద్య సమర్పణ గావించారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కు బడులు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాద లు అందుకున్నారు. ఆలయ అభివృద్ధి, అన్నదానం కొరకు దాతలు విరాళాలు అందజేశారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణంలో మారుమోగాయి.

# అగళిలో వైభవంగా వినాయక నిమజ్జనం





అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో మైలార లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుడిని శనివారం చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా లంబోధరుడికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగురంగుల పూలమాలలతో విద్యుత్ దీపాలంకరణ చేసి ట్రాక్టర్లో ఉంచి ప్రత్యేకంగా అలంకరించి గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి ఎస్సీ కాలనీ యువతి యువకులు వందలాది మహిళలు చిన్నారులు చేరుకొని డీజే సౌండ్‌తో మహిళలు నృత్యం చేస్తూ ర్యాలీగా వెళుతూ సంబరాల్లో మునిగిపోయారు. ఒకరోజు ముందు రాత్రి యువకులంతా మేల్కొని గ్రామంలోని మెయిన్ బజార్లో మామిడి తోరణాలు అరటి కందులతో విద్యుత్తు దీపాలంకరణతో గ్రామం మొత్తాన్ని యువకులు అలంకరించారు.

లంబోదరుడికి ప్రత్యేక పూలమాలలతో అలంకరించి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువకులు చిన్నారులు వినాయకుని ఫోటోతో టీ షర్టులు ధరించి కండువాలతోను డిజె సౌండ్ తో కేరింతల కొడుతూ పాటలకు డ్యాన్సులు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అగళి గ్రామంలో వినాయకుని నిమజ్జనంతో పండుగ వాతావరణం నెలకొంది.

వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రముఖులు పాల్గొని లంబోదరుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాల వారు సైతం వందలాది మంది భక్తులు అగళి కి చేరుకుని గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షిస్తూ తన్మయత్వం పొందారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ బీసీ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హల్కూరు కాంతరాజు, గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షుడు కోడిపల్లి కామరాజు, మహేంద్ర ఎంపిటిసి సతీష్, ఎస్బిఐ మంజు, జెడ్పిటిసి ఉమేష్ టిడిపి కన్వీనర్ తిప్పేస్వామి, శివప్ప రమేష్,కెంచు యాదవ్ పోస్టు రాజన్న,మారుతి, టీ పొడి రాజన్న,మీసాల నాగరాజు, కమ్మరి శివన్న, దాబా రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే వారెవరు?

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరని వ్యథగా మారిందంటూ వాహనదారులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టణంలోని ప్రధానంగా వలిసాబ్ రోడ్, ఎక్బాల్ సర్కిల్ వాసులు ట్రాఫిక్ సమస్య కారణంగా ప్రతి రోజు చుక్కలు చూస్తున్నారు. ఎగ్ బాల్ సర్కిల్ ఉన్న సింగల్ వే రోడ్డు పైనే లారీలను షాపులు ముందు ఆపి సరుకు లోడింగ్, అన్ లోడింగ్ చేయడం కారణంగా ట్రాఫిక్ తీవ్రంగా పరిణమిస్తుంది. దీనికి తోడు పెద్ద పెద్ద ఆటోలు అదే రోడ్డు కుండా ప్రయాణిస్తుం డడంతో సమస్యకు మరింత ఆజ్యం పోస్తోంది. ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని పట్టణవాసులు ఎన్నిసార్లు మొర పెట్టు కున్న పోలీసులు చర్యలు చేపట్టక పోవడమే ప్రధాన కారణం అంటూ అక్కడి వాసులు అంటున్నారు.అలాగే వలిసాబ్ రోడ్డులో వైపులా రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలను షాపులు ముందు ఉంచడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. పట్టణంలో



ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు సిబ్బందికి ఆదేశించిన వారు నిర్లక్ష్య ధోరణి తోనే ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవు తోందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని ఎక్బాల్ సర్కిల్ నందు పగల కాకుండా రాత్రిపూట సరుకు లోడింగ్, అన్లోడింగ్ చేసేలా చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ సమస్య సగం తీరుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పట్టణ సీఐ ప్రత్యేక చర్యలు చేపట్టి.. సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని వాహన దారులు, పట్టణ వాసుల కోరుతున్నారు.

## భారతదేశ సంస్కృతి, చారిత్రకతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి



రాప్తాడు మేజర్ న్యూస్ :భారతదేశ సంస్కృతి, చారిత్రకత పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి అని ఎస్విఐటి కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్ రెడ్డి ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అన్నారు. శనివారం ఎస్విఐటి ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు భారతదేశ చారిత్రకత సంస్కృతిపై విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎస్విఐటి కళాశాల యాజమాన్యం లేపాక్షి పర్యాటక ప్రదేశానికి విహారయాత్ర పర్యటించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మన దేశ నాగరికత ప్రాచీన కాలం నాటి , సంస్కృతులు , కళాకృతులు వాటిపై అవగాహన కల్పించేందుకు కళాశాల ఆధ్వర్యంలో విహారయాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానాన్ని పెంపొందించేందుకు విహారయాత్రలు తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఫల్యాలను ప్రశ్నించిన ఆర్ఎంపి వైద్యుడిపై జన సైనికుల దాడి దుర్మార్గం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మహిళలు కనబడటం లేదని, సుగాలి ప్రీతి కేసులో న్యాయం చేస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చాక విస్మరించడంపై కృష్ణాజిల్లా బందర్ మండలం మంగినపూడి గ్రామం లో రజక సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు గిరిధర్ కుమార్ పై జనసేన నాయకులు విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమని రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్, న్యాయవాది సి. హనుమన్న పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలులో వైఫల్యాలను ప్రశ్నించే ... తెలియజేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని.. ఆ స్వేచ్ఛను కాలరాసే విధంగా.. రజక కులానికి చెందిన వైద్యుడుపై దాడి.. ప్రజాస్వామ్య విరుద్ధమనీ.. జనసైనికుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



## వైసిపి దుష్ప్రచారాలు నమ్మవద్దు

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

### - 16మందికి రూ.10.72లక్షల చెక్కులు అందచేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కొత్త నిర్మించే మెడికల్ కళాశాలలను, ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మొత్తం 16మంది లబ్దిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికిల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ ప్రచారం మెదలు పెట్టారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నల్లమాడ,మేజర్ న్యూస్ : మండలంలోని వెళ్ళమద్ది గ్రామానికి చెందిన ఎస్. నరసింహులు (55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న మండల టీడీపీ నాయ కులు వేళ్ళ మద్ది గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతు డి భార్య రూ.5వేలు ఆర్థిక సాయం అందించి, పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్పించిన వారిలో టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, కొట్ల మంజూరెడ్డి, మాజీ ఆర్మీ రెహమాన్ , డీలర్ నారాయణ స్వామి, పూల రామయ్య, కొండ్రెడ్డి బయారెడ్డి, యానిమేటర్ నాగరాజు, ఎం రవికుమార్, డి. బాలిరెడ్డి, తదితరులున్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాతకు అంతిమ సంస్కారాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : గుత్తి హైవే మీద సంచరిస్తూ అక్కడ పడి ఉన్న వ్యర్థలను స్వీకరిస్తూ అనారోగ్యంతో ఒక గోవు మృతి చెందగా స్థానికులు సాయి ట్రస్ట్ కు సమాచారం అందించ గా వెంటనే స్పందించి ఘటనా స్థలం చేరుకుని అంతిమ సంస్కార నిర్వహించారు. మొదట సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ గోమాతకు పూజ నిర్వహించి ఒడి బియ్యం పెట్టి లక్ష్మీ అష్టోత్తరంతో పూజలు నిర్వహించారు. అనంతరం టూజర్ ద్వారా ట్రాక్టర్ లోనికి గోవును వేసి రాచనపల్లి వద్దకు ట్రాక్టర్లు తీసుకెళ్లి అక్కడ జెసిబి సహకారంతో వి గుంతను త్రవ్వి సాంప్రదాయంగా గోవుకు అంతిమ సంస్కా రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు 11 గోవులకు అంతిమ సంస్కార నిర్వహించమని పవిత్రమైన మహాలయల్లో గోవుకు అంతిమ సంస్కారాలు నిర్వహించే భాగ్యం లభించిందనిలి గోవులో సకల దేవతలు నివసిస్తున్నారని ఈ అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని వై.రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సహాయం అందించారు.

## యానిమేటర్ చిదానంద ఆకస్మిక మృతి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామానికి చెందిన చిదానంద యానిమేటర్ గా పని చేస్తున్నాడు.. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.. మృతుడి చిదానంద కుటుంబ సభ్యులకు డి ఆర్ డి ఎ , వెలుగు సిబ్బంది తమ వంతు సహాయ సహకారంగా , రూ. 12500 తెదేపా సీనియర్ నాయకుడు ,మాజీ మండల కార్యదర్శి, కల్యం తిప్పే స్వామిరూ. 5000 తమ వంతు సహకారంగా మట్టి ఖర్చులకు మృతుడి కుటుంబ సభ్యులు అందించారు.. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ చిదానంద మంచికి మారుపేరుగా ఉండేవాడని అలాంటి వ్యక్తి అతి చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమని తిప్పే స్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాడు. డీలర్ సీనియర్ నాయకులు బంకు పరమేశ్వర, మాజీ సర్పంచ్ పరమేశ్వర , వెలుగు సిసి వేణుగోపాల్, తిప్పే స్వామి, తదితరులు పాల్గొన్నారు

## భాష్యం పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు, హిందీ భాష ప్రాము ఖ్యతను విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ అశోక్ కుమార్ తెలియజేశారు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి, ప్రిన్సిపల్ మాట్లాడుతూ హిందీ భాష చాలా ప్రత్యేకమైనది హిందీ భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న భారతదేశంలో జరుపుకుంటారని.1949 సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగ సభలో హిందీని దేవనాగరి లిపిలో అధికారిక భాషగా ఆమోదించారనిదేశంలోని ప్రజలందరిని ఒకతాటిపై నడిపేందుకు, భాషా ఐక్యతను, హిందీ భాష ఉపయోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. హిందీ భాష దేశ ఐక్యతను, సంప్రదాయాన్ని, సాహిత్యాన్ని నిలబెట్టడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కువగా మాట్లాడే భాషల్లో హిందీ రెండవ స్థానంలో ఉందని అన్నారు, ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్, హెచ్ఎం లు సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెలవు రోజున విద్యార్థులను వదలని నారాయణ జూనియర్ కళాశాల



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలసెలవు రోజుల తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకొని బంద్ చేయించిన పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు బాబావాలి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో విద్యార్థిని విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని పీ డీ ఎస్ యు విద్యార్థి సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు సెలవు రోజులలో సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే విద్యార్థులు మానసికంగా వేదనకు గురవుతారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏమో సెలవు రోజులలో తరగతులు నిర్వహించకూడదని చెప్పినప్పటికీ దానిని పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి పిడిఎస్యు పట్టణ నాయకులు అనుదీప్ గణేష్ రెడ్డి మంజునాథ్ పాల్గొన్నారు.

# కదలిరండి... పేదరికాన్ని దూరం చేసిన ఆర్డిటిని కాపాడుకుందాం

**- 15 జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నాకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డిటి అభిమానులు, లబ్ధిదారులు తరలిరండి**

**- జిల్లా ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకుల పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో కడు పేదరికంలో మగ్గుతున్న ఎస్సీ, ఎస్టీలకు తన సేవల ద్వారా పేదరికంను దూరం చేసిన... ఆర్డిటి సంస్థ.... నేడు ప్రభుత్వాల చర్యల వల్ల .. ఆర్డిటి పేద ప్రజలకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని.... ఈ క్లిష్ట పరిస్థితుల్లో పేదలందరూ.. చేయి చేయి కలిపి... పోరాటాల ద్వారా ఆర్డిటి ని కాపాడుకునేందుకు ఐక్యంగా ముందుకు రావాలని జిల్లా ఎస్సీ, ఎస్టి సంఘాల అఖిలపక్ష కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఆర్ డి ట సంస్థ పరిరక్షణ, ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కోసం ఈనెల 15న తలపెట్టిన మహాధర్నా కు తరలి రావాలని పిలుపునిస్తూ శనివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగించాలని.. ఎఫ్సిఆర్ఏ రన్యువల్ చేయాలని అనేక నెలలుగా పేదలతో కలిసి అనేక రూపాలలో పోరాడుతున్న.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముఖ్యంగా పేద ఎస్సీ ,ఎస్టీలతో ఆర్డిటికీ విడదీయరాని అనుబంధం ఉందని.... విద్య, వైద్య, గృహ నిర్మాణ, ఆర్థిక సహాయం, పొదుపు మహిళలకు ఆసరా, పేద క్రీడాకారులకు ప్రోత్సాహం, ఇలా ఎన్నో.. రకాలుగా సేవలు రూపంలో ఆర్డిటి సంస్థ ఎస్సీ, ఎస్టీ ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. అలాంటి సంస్థకు నేడు సేవలు ఆగిపోతే... ఉమ్మడి జిల్లాలోని పేదలు... ముఖ్యంగా ఎస్సీ ,ఎస్టీలకు తీరని నష్టమన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ.. ఆర్డిటినీ జిల్లా నుండి తరలిపోకుండా... కాపాడుకునేందుకు.. గ్రామీణ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, ఆర్డిటి సేవలు పొందిన లబ్ధిదారులు, మహిళలు తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు బీసీ ఆర్ దాస్, అక్కులప్ప, ఎల్లన్న, దాసగానపల్లి కుల్లాయప్ప, సూరి, సాకే చిరంజీవి, బాణాసి శీన, రామకృష్ణ, ఆదినారాయణ, పాల్గొన్నారు.

# నిరసన వారోత్సవాలు విజయవంతం చేయండి : ఏపీటీఎఫ్




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అపరిష్కృత సమస్యల పరిష్కారానికై ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన రెండవ రోజు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమం మూడవరోజు ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యాలు 15వ తేదీ తాలూకా స్థాయిలో నిరసన కార్యక్రమం 16వ తేదీ జిల్లాస్థాయిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా 12వ పిఆర్సి నియామకం 30 శాతం మధ్యంతర భృతి బకాయి పడ్డ 4 డి ఏల మంజూరు విద్యార్థుల విలువైన సమయాన్ని వృధా చేస్తున్న నూతన అసెస్మెంట్ బుక్లెట్ విధానం ఉపసంహరణ ఓపిఎస్ అమలు డిమాండ్లపై నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని జిల్లా సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే పై డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల దశల వారి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటగిరి వన్నప్ప జిల్లా నాయకులు బాలముద్దన్న, కదిరప్ప, ఆంజనేయులు, ఓబులేసు, ఒబన్న, శంకర్, నారాయణ, నాగరాజు, సురేష్ వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా హిందీ భాష దినోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఆదివారం సెలవు కారణంగా శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల, ప్రధానోపాధ్యాయురాలు జి.లావణ్య రామ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు. విద్యార్థులు మన జాతి పితా మహాత్మా గాంధీ, ప్రేమ్ చంద్, సుమిత్ర నందన్ పంత్, ప్రసాద్, సోహన్ లాల్ దివేది, కబీర్ దాస్,రాంధారి సింగ్ దినకర్,మీరా బాయ్,కేదార్ నాథ్ అగర్వాల్, ఇతర హిందీ కవి కవయిత్రుల గురించి చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి ఆంగ్ల భాష చదువుతో పాటు మన జాతీయ భాషైన హిందీ భాష, విశిష్టతను గురించి పిల్లలకు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## 30 శాతం

# ఐ ఆర్ ప్రకటించాలి

**- మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబుకు ఏపీ టీఎఫ్ వినతి**

**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్**: ఐ ఆర్ 30 శాతం ప్రభుత్వం ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని ధర్మవరం పట్టణ మండలానికి చెందిన ఏపీటీఎఫ్ నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాల ఇన్చార్జి హరీష్ బాబు ను కోరారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మూడవ రోజు శనివారం స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ అందుబాటులో లేనందున నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ హరీష్ బాబు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బి కే ముత్యాలప్ప మరియు ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి, కే బలరాముడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థులు సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టకరం అన్నారు. 12 వ పిఆర్సి వెంటనే ప్రకటించి, ఐ ఆర్ ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లు వెంటనే ప్రకటించాలనీ వారు కోరారు. ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలి, అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలి అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు ధర్మవరం మండల పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్, బత్తలపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాగశేషు, చెన్నైకొత్తపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయంచేస్తున్న ఉద్యోగస్తుల సమస్య లు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు. వెంటనే సమస్య లు పరిష్కారం చేయాలి ని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జెన్నే నాగప్ప, గోపాలకృష్ణ మారెప్ప నరసింహులు బయన్న వాసుకుమార్,శంకర్ నారాయణ,హేమంత్ బాలయ్య జగదీష్ రవికుమార్ చంద్రుడు చంద్రశేఖర్ లోకేష్ ఆదినారాయణ నరసింహమూర్తి భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ రణభేరిని

# విజయవంతం చేయండి

**గోడపత్రికలు ఆవిష్కరించిన యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు, సంబంధించిన విద్యారంగ సమస్యలు ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేది వరకు నిర్వహించే రణభేరిని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యదర్శి కిష్టప్ప, సీనియర్ నాయకులతో కలసి గోరంట్ల యుటిఎఫ్ జోన్ ఆధ్వర్యంలో రణభేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రణభేరి కార్యక్రమం ఈ నెల 17వ తేదీన సత్య సాయి జిల్లా పెనుకొండ నందు ప్రారంభమై గోరంట్ల మీదుగా సాయంత్రం కదిరిలో ముగింపు ఉంటుందని తెలియజేసారు. కావున గోరంట్లలో జరిగే యుటిఎఫ్ రణభేరి కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, గోరంట్ల మండల అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, శ్రీధర్ రావు, కిష్టప్ప, రామకృష్ణ, నగేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద

## పేదలకు, విద్యార్థులకు అన్నదానం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు కీర్తిశేషులు ఎం. బాలరంగప్ప 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఎం.శివారెడ్డి వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేశామన్నారు.

ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్యామల, పి.వెంకటలక్ష్మి, సదాశివ, లక్ష్మీనారాయణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పెంపు మా హక్కు

**జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీగా ఉన్న బీసీలకు 49 శాతం రిజర్వేషన్ల పెంచుకుండా అన్యాయం జరుగుతుందంటే తమ వర్గాలు ఎంత వెనకబడిపోయమో అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ అమర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జేఏసీ కార్యాలయం విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల అప్పుడు అన్ని రాజకీయ పార్టీలు తమది బీసీ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు తాము కట్టుబడి ఉన్నామని, ఈ పార్టీలు మావి కాదని, బీసీలే పార్టీకి వెన్నెముకనని, ఇవి మీ బీసీల పార్టీలని తప్పుడు ప్రసంగాలు ఇచ్చి బీసీలతో ఓట్లు వేయించుకొని తీరా అధికారం దక్కాక వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత బీసీల వైపు కన్నెత్తి చూడరని ఆరోపించారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఓబీసీలకు 49 శాతం రిజర్వేషన్లు మించ కూడని ఆరోజు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ విధంగా తమ వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులలో 49 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీలకు ఏ విధంగా అయితే రిజర్వు పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాలు స్థానాలు ఉన్నాయో, ఆ విధంగా జనాభా ప్రతిపాదన, ప్రకారం బీసీలకు కూడా రిజర్వు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఉద్యోగుల పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బీసీలకు కూడా బీసీ యాక్ట్ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు..